నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

బుధవారం 1 నవంబర్ 2023 | SIDDIPET | పేజీలు : 12
WEDNESDAY, NOVEMBER 1, 2023 | | PAGES


## ప్రజల తలలో నాలుకలా ఉండే వ్యక్తి కొత్త ప్రభాకర్‌రెడ్డి

### ఎంపీపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్న ప్రజలు

- ఇంతటి దారుణానికి ఒడిగడుతారా అని ఆక్రోశం
- కాంగ్రెస్ పార్టీ కీచకుడు పాల్పడ్డ దుశ్చర్యతో ఉలిక్కిపడ్డ దుబ్బాక
- ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు, మృత్యుంజయ హోమాలు
- సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో సేవలు
- మంత్రి హరీశ్‌రావు సన్నిహితుడు అని పేరు
- నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలు
- సొంత డబ్బులతో అనేక సేవా కార్యక్రమాలు
- ఆయన్ను తలుచుకుంటున్న మెదక్ పార్లమెంట్ ప్రజలు

మధ్య పేజీల్లో..



దుబ్బాకలో సొంత డబ్బులతో దివ్యాంగురాలికి స్కూటీ అందజేస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి (ఫైల్)

# సౌమ్యుడు.. సేవాతత్పరుడు

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి సౌమ్యుడు, మృదుస్వభావి అని పేరుంది. ప్రజల మధ్య ఉండే నాయకుడని ఆయనకు గుర్తింపు ఉంది. అలాంటి మంచి మనిషిపైన హత్యాయత్నం జరగడం దుబ్బాక నియోజకవర్గ ప్రజలతోపాటు ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. ఎవరు ఏమన్నా పట్టించుకోకుండా తనపని తాను చేసుకుంటూ పోయే ఇలాంటి మనిషిపై దాడి చేయడానికి చేతులు ఎలా వచ్చాయంటూ ప్రశ్నిస్తున్నారు. చీమకైనా హానిచేయని మంచి మనసున్న నాయకుడని, ఎవరి వద్ద రూపాయి ఆశించకుండా నిస్వార్థంతో ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయాల్లోకి రాకముందు నుంచే కొత్త ప్రభాకర్‌రెడ్డి సేవాభావాన్ని చాటుకుంటూ సమాజసేవలో ముందున్నారు. 'కేపీఆర్ ట్రస్టు' ఏర్పాటు చేసి 2007 నుంచి దుబ్బాక నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సొంతంగా డబ్బులు ఖర్చుచేసి యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు, పోటీ పరీక్షల అభ్యర్థులకు భోజనం పెట్టించి ఉచితంగా కోచింగ్ ఇప్పించారు. ఇన్ని మంచి పనులు చేసిన కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని అందరూ ఖండిస్తున్నారు.

*– సిద్దిపేట ప్రతినిధి/ దుబ్బాక, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)*


సిద్దిపేటలో 'నవ సిద్దిపేట' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు

# ఔర్ ఏక్ దక్కా.. దేడ్ లాక్ పక్కా

### సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదు

'ఔర్ ఏక్ దక్కా... దేడ్ లాక్ పక్కా' అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట, గజ్వేల్‌లో మంగళవారం నియోజకవర్గాల స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రేమతో ప్రజలను ఓటు అడిగి మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. అభివృద్ధి అంటే సిద్దిపేటేనే అన్న ప్రతిపక్ష నాయకులు ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి అండగా ఉండాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. గజ్వేల్ నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచేది, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేది కేసీఆరేనని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

*– సిద్దిపేట/గజ్వేల్, అక్టోబర్ 31*

- చేసింది చెబుదాం.. ప్రజలను ఓటు అడుగుదాం
- అభివృద్ధి అంటే సిద్దిపేటేనా అన్న ప్రతిపక్షాలు..
- ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతాయి
- ప్రభాకరన్నకు అండగా ఉందాం..
- దుబ్బాక గెలుపు బాధ్యత మనపై ఉంది
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- ముక్తకంఠంతో నినదించిన బీఆర్‌ఎస్ శ్రేణులు
- సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గ సమావేశాలు
- కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేసిన మంత్రి

8

# ఆగ్రహజ్వాలలు

### భగ్గుమన్న గులాబీదండు.. హత్యా రాజకీయాలపై ఆగ్రహం

- స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారులు
- గ్రామాల్లో ర్యాలీలు, రాస్తారోకోలు
- ఎక్కడికక్కడ బీఆర్‌ఎస్ శ్రేణుల నిరసనలు, మిన్నంటిన ఆందోళనలు
- మెదక్ ఎంపీ త్వరగా కోలుకోవాలని పూజలు, హోమాలు
- చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు

మధ్య పేజీల్లో..

ఆగ్రహజ్వాలలు మిన్నంటాయి. గులాబీదండు భగ్గుమన్నది. బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నానికి నిరసనలు వెల్లువెత్తాయి. దుబ్బాక నియోజకవర్గంలో మంగళవారం బంద్ పాటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాలు స్వచ్ఛందంగా మూసి వేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామగ్రామాన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆలయాల్లో పూజలు, మృత్యుంజయ హోమాలు చేశారు. మసీదులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దాడిని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో ఖండించారు. దాడికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

*– దుబ్బాక, అక్టోబర్ 31*

దుబ్బాక నియోజకవర్గంలో బంద్ ప్రశాంతం


దుబ్బాకలో నిర్మానుష్యంగా మారిన ప్రధాన రహదారి


దుబ్బాకలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## సిద్దిపేట తరహాలో జనగామ అభివృద్ధి

- ఆశీర్వదిస్తే అందరివాడిగా పనిచేస్తా
- కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఆగమైపోతం
- మోసగాళ్లను నమ్మితే గోస పడాల్సిందే
- బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జనగామ పట్టణంలో ఇంటింటి ప్రచారం

జిల్లా కేంద్రం రూపురేఖలు మారుస్తా


జనగామ పట్టణంలో మహిళలను ఓటు అడుగుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

7